ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
2. ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
3. వ్యాస పూర్ణిమగా కూడా పేర్కొనే గురు పూర్ణిమను ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.
4. తెలంగాణ, కోస్తా ఆంధ్రప్రదేశ్ లతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

------------------------

**GOVT - ALL PARTY MEET**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని ఈ సమావేశంలో కోరే అవకాశాలు ఉన్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

2024-25 కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ఎల్లుండి ప్రవేశపెడతారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనంగా ఉంటుందని గత నెలలో పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఆరు కొత్త బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**NSD**

------------------------

**PM - WORLD HERITAGE**

ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు. ఈ సాయంత్రం 7 గంటలకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా సదస్సునుద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ సదస్సు జరుగుతుంది. ప్రపంచ వారసత్వ కమిటీ సదస్సుకు భారతదేశం తొలిసారిగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ కమిటీ సంవత్సరానికి ఒకసారి సమావేశమవుతుంది. ప్రపంచ వారసత్వానికి సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిటీ నిర్వహిస్తుంది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉండగలిగే ప్రదేశాలను నిర్ణయించడం కూడా ఈ కమిటీ బాధ్యత. ప్రపంచ వారసత్వ జాబితాలో కొత్త ప్రదేశాలను నామినేట్ చేసే ప్రతిపాదనలపై ఈ సదస్సు చర్చిస్తుంది. ఇప్పటికే ఉన్న 124 ప్రపంచ వారసత్వ ఆస్తుల పరిరక్షణ నివేదికలపై కూడా చర్చ జరుగుతుంది. ప్రపంచ వారసత్వ నిధులకు అంతర్జాతీయ సహాయం, వినియోగం గురించి సదస్సు చర్చిస్తుంది.

**NSD**

--------------------

## PM- WORLD HERITAGE – MESSAGE

ప్రపంచ వారసత్వ కమిటీ సదస్సుకు భారతదేశం ఆతిథ్యమివ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం ఈ కమిటీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను ఎంతో ఆసక్తితో ఉన్నానని సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్ లో వివరించారు. దేశ వారసత్వాన్ని పరిరక్షించే మార్గాలపై అభిప్రాయాలను పరస్పరం పంచుకోవడానికి ఇది ఒక ముఖ్యమైన వేదిక అని మోదీ పేర్కొన్నారు.

**NSD**

----------------------

## AMARNATH-YATRA

అమర నాథ్ యాత్రికులతో కూడిన మరో బృందం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుండి కాశ్మీర్ లోయకు ఈ తెల్లవారుజామున బయలుదేరింది. ఈ బృందంలో 3,113 మంది భక్తులు ఉన్నారు. ఈ యాత్రికులు బేస్ క్యాంపు నుంచి 123 వాహనాల్లో ఈ తెల్లవారుజామున బయలుదేరారు. ఈ బృందంలో 2,315 మంది పురుషులు, 692 మంది మహిళలు, నలుగురు పిల్లలు, 87 మంది సాధువులు ఉన్నారు.

**NSD**

--------------------------

**BJP-PUNE CONVENTION**

మహారాష్ట్రలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈరోజు పూణెలో  ఆ రాష్ట్ర బీజేపీ శాఖ ఒక మహాసభను నిర్వహిస్తోంది. పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ మహాసభను ప్రారంభిస్తారు. ఈ మహాసభలో దాదాపు 5 వేల 300 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే తెలియజేశారు. ముగింపు సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతారు  అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సంవాద్ యాత్రల షెడ్యూల్‌ను ఈ సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉంది.

**NSD**

-------------------------

**KERALA - NIPAH VIRUS**

కేరళలో మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడికి నిపా వైరస్ సోకినట్లు వెల్లడైంది. పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలో నిర్వహించిన పరీక్షలో ఈ బాలుడికి నిపా పాజిటివ్ అని తేలిందని కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. ప్రస్తుతం ఈబాలుడు కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిపా వైరస్ ను ఎదుర్కోవడానికి రాష్ట్రం పూర్తి సన్నద్ధతతో ఉందని, తగిన  చర్యలు కూడా తీసుకున్నామని మంత్రి చెప్పారు. ఇందు కోసం మలప్పురం జిల్లాలో కంట్రోల్ రూమ్ కూడా ప్రారంభమైంది.  చిన్నారితో సన్నిహితంగా ఉన్న బంధువులను పరీక్షిస్తున్నారు.

**NSD**

---------------------

**GURU PURNIMA**

వ్యాస పూర్ణిమగా కూడా పేర్కొనే గురు పూర్ణిమను ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభాకాంక్షల సందేశాన్ని సామాజిక మాధ్యమ పోస్ట్ లో ప్రధానమంత్రి పంచుకున్నారు. ఈ పండుగను ఆషాడ మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక గురువులను, విద్య బోధించే ఉపాధ్యాయులను ప్రజలు గౌరవించుకుంటారు. వివేకంతోనూ ఆశీస్సులతోనూ తమ జీవితాలను తీర్చిదిద్ది, మార్గదర్శకంగా నిలిచిన తమ గురువులను ఈ సందర్భంగా ప్రజలు స్మరించుకుని, కృతజ్ఞతలు తెలియజేస్తారు.. బుద్ధ భగవానుడు బోధి వృక్షం క్రింద జ్ఞానోదయం పొందిన తర్వాత ఈ సందర్భంగా మొదటిసారిగా సందేశం అందజేశాడు. బుద్ధభగవానుడు బుద్ధగయ నుండి సారనాథ్ వెళ్లి పౌర్ణమి రోజున తన ఉపన్యాసం ఇచ్చాడు. అందువల్ల ఈ రోజు బుద్ధుని అనుచరులు ఆయనను పూజిస్తారు.

**NSD**

---------------

**REV. IMD-WEATHER**

తెలంగాణ, కోస్తా ఆంధ్రప్రదేశ్ లతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, కోస్తా కర్ణాటక, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, హర్యానా, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మరాఠ్వాడా, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, తెలంగాణలలో ఈ రోజు భారీ వర్ష పాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. కొంకణ్, గోవా,

మధ్య మహారాష్ట్ర, గుజరాత్,  మధ్యప్రదేశ్‌లలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. దేశ రాజధాని ప్రాంతంలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్,  పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో బుధవారం వరకు భారీ వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

------------------------

**TELANGANA-RAINS**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.  ఫలితంగా వివిధ నీటిపారుదల ప్రాజెక్టులలోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతోంది. కొన్ని చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అత్యధికంగా భారీ వర్షాలు కురిశాయి. ఈ ఉదయం 6 గంటల వరకు నిజామాబాద్ జిల్లా వేంపల్లెలో అత్యధికంగా 176.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇదిలావుండగా, అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. నగరంలోని హుస్సేన్ సాగర్‌లో నీటి మట్టాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య రోడ్డు మార్గాలు తెగిపోయాయి. కాలువలు, వాగులు పొంగిపొర్లడంతో కొన్ని రహదారులపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

కొండ వాగు, కట్టలేరు, జల్లేరు వంటి వాగులు పొంగి పొర్లడంతో సరిహద్దు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గోదావరి ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, నదిలోకి భారీగా నీరు రావడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం 36.1 అడుగులకు చేరుకుంది. ఇదిలావుండగా భారీగా వరద నీరు రావడంతో ఈ ఉదయం తాలిపేరు ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో 25 గేట్లను తెరిచారు. వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో అధికారులు 7 గ్రామాలను అప్రమత్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెదవాగులో నీరు చేరడంతో వివిధ గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించారు.

**NSD**

------------------------

**CBI - NEET - UG**

నీట్-యూజీ పేపర్ లీక్ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ మరో ముగ్గురిని అరెస్ట్ చేసింది. అరెస్టయిన వారిలో ఇద్దరు వ్యక్తులు - రాజస్థాన్‌లోని భరత్‌పూర్ మెడికల్ కాలేజీకి చెందిన వైద్య విద్యార్థులు ఉన్నారు. మూడో వ్యక్తి పేపర్ లీకేజీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందించినట్లుగా గుర్తించారు. మే 5వ తేదీన జరిగిన నీట్-యుజి పరీక్ష రోజున జార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో నిందితులను సాంకేతిక నిఘా ద్వారా కనుగొన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

-----------------------

**SHUKLA MP-I**
**21.07.2024**
**PM - WORLD HERITAGE**

Prime Minister Narendra Modi will inaugurate the 46th Session of the World Heritage Committee at Bharat Mandapam in New Delhi at 7 PM today. Mr Modi will also address the gathering on the occasion. India is hosting the World Heritage Committee Meeting for the first time which will continue till 31st of this month. The World Heritage Committee meets once a year and is responsible for managing all matters pertaining to World Heritage and deciding on sites to be inscribed on the World Heritage list. During this meeting, proposals for nominating new sites on the World Heritage list, State of Conservation reports of 124 existing World Heritage properties, International Assistance and Utilisation of World Heritage Funds among others will be discussed.

**SANJIO DP-I**
**21.07.2024**
**PM- GURU PURNIMA**

Prime Minister Narendra Modi expressed greetings to the nation on the occasion of Guru Purnima today. He extended his greetings to the people in a social media post.

Guru Purnima falls on the full moon day of Ashadha month. People express gratitude to teachers and spiritual mentors on this day. This day is also called as Vyas Purnima to commemorate the birth anniversary of sage Ved Vyas.

**<><>Suparna/1118 hrs**

**SHUKLA MP-I 21.07.2024**
**REV. IMD-WEATHER**

India Meteorological Department, IMD has forecast heavy rainfall over Konkan, Goa, Madhya Maharashtra, Gujarat, Madhya Pradesh during the next four days. IMD said, heavy rainfall is likely over Vidarbha,

Chhattisgarh, Coastal Karnataka, Uttarakhand, West Uttar Pradesh, Haryana, Arunachal Pradesh, Assam, Meghalaya, Marathwada, Coastal Andhra Pradesh, Yanam and Telangana today. **Light to moderate rainfall is also likely over the national capital region today.**

The weather agency also predicted heavy rainfall over Rajasthan, Himachal Pradesh, Punjab, Bihar, Uttar Pradesh and Uttarakhand till wednesday. Meanwhile, National Capital Delhi recorded 37.8 degree celsius maximum and 27.6 degree celsius maximum temperature yesterday.

**<><>RAHISUDDIEN/0718**

**SHUKLA:: KAMINI MP-I**
**21.07.2024**
**TELANGANA-RAINS**

In Telangana, heavy rains continue to lash several parts of state resulting in steady inflows into different irrigation projects and overflowing rivulets at some places. Nizamabad, Nirmal and Jagitial districts received very heavy rainfall with Vempalle 'of Nizamabad district recording the highest rainfall of 176.8 mm till 6AM this morning. Meanwhile, Hyderabad Met Centre predicted more rains for next 24 hours due to the low-pressure area. In Hyderabad, moderate rainfall was recorded in almost all areas. Water levels at the Hussain Sagar in the city reached to its brim.

Meanwhile, the road links between Telangana and Andhra Pradesh have been cut off due to the flash floods and heavy rains lashing in NTR District. As per the officials, vehicular traffic has been suspended on some roads as the canals and streams were overflowing. Streams like Konda Vaagu, Kattaleru and Jalleru are on spate causing severe inconvenience to passengers travelling in border villages.

Due to incessant rains in River Godavari upper riparian areas and heavy inflowing into the river, water level at Bhadrachalam reached to 36.1 feet. Meanwhile, due to heavy inflows, 25 gates of the Taliperu Medium Irrigation Project have been opened this morning and the authorities have put 7 villages on alert as flood water is being released down-stream. People from the low-lying areas from a few villages have been evacuated to relief camps following breaches to Pedavagu in Bhadradri Kothagudem district.

**MS Lakshmi, Hyderabad, MAIL/0716**

**SHUKLA MP-I 21.07.2024**

**GURU PURNIMA**

Guru Purnima, also known as Vyasa Purnima, is being celebrated today. The festival is dedicated to spiritual and academic teachers. On this occasion, people remember and pay their gratitude to Gurus who guide and shape their lives with their wisdom and blessings.

Lord Buddha had given his first sermon on this occasion after achieving enlightenment under the bodhi tree. Lord Buddha had travelled to Sarnath from Bodhgaya and had given his sermon on the full moon day. Thus, the followers of Buddha worship him on this day.

**Various Sources/0648**

**SHUKLA:: KAMINI MP-I**
**21.07.2024**

**VAISHNAV - PUNE STATION**

Railway Minister Ashwini Vaishnaw inspected the Pune railway station yesterday evening and took stock of the facilities available at the station. Speaking to the media on this occasion, Mr. Vaishnaw said that Pune station is an important station and a discussion on how to increase the facilities and capacity of this station was held during this inspection. He asserted that the heritage of Pune Station will be preserved, while enhancing the facilities and capacity in a phased manner. Informing that Uruli (उरुळी) station will be developed along with Pune, Mr. Vaishnaw said that it has been decided to develop Uruli station as a big terminal.

**Manoj Kshirsagar, PUNE/MAIL/0631**

**SHUKLA:: KAMINI MP-I**
**21.07.2024**

**TELANGANA-AWARD**

Telangana government has nominated eminent writer and poet Jukanti Jagannatham for the prestigious "Sri Dasarathi Krishnamacharya Award" for this year. The state government announced that Mr Jagannatham will be bestowed with the award including one lakh rupees cash and a memento on the occasion of the birth anniversary of Dasarathi

Krishnamacharya. State government issued the orders to this effect yesterday as per the recommendations of the Committee constituted by the government. Chief Minister A Revanth Reddy congratulated Jagannatham for being nominated to the prestigious award.

**MS Lakshmi, Hyderabad, MAIL/0616**

**SHUKLA:: KAMINI MP-I**
**21.07.2024**

**BJP-PUNE CONVENTION**

A day-long convention of Maharashtra BJP is being organized in Pune today in view of upcoming assembly assembly elections in the state. BJP state president Chandrashekhar Bawankule informed that around 5 thousand 300 office bearers will participate in this convention to be inaugurated by senior party leader and Union Minister Nitin Gadkari. Union Home Minister Amit Shah will attend the concluding session. The schedule of Samvad Yatras to be taken out across the state before the assembly elections is likely to be finalized in this convention.

**Manoj Kshirsagar, PUNE/MAIL/0612**